## భారీ వర్షం..కొట్టుకుపోయిన వంతెన



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ప్రతినిధి :** ఆసిఫాబాద్ మండలంలోని గుండి గ్రామం వాగుపై రాకపోకలు కొనసాగించేందుకు గుండి గ్రామస్థులు తాత్కాలిక వంతెన నిర్మించుకున్నారు. గుండి తాత్కాలిక వంతెన ఆదివారం కురిసిన భారీ వర్షాల కారణంగా వాగు ఉధృతంగా ప్రవహించడంతో తాత్కాలిక వంతెన కొట్టుకుపోయింది. దీంతో గుండి గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలం మొదలవ్వడానికి ముందు కురిసిన వర్షాలకే రాకపోకలకు ఇబ్బంది ఏర్పడితే వర్షాకాలంలో గుండి గ్రామానికి బాహ్య ప్రపంచానికి సత్‌సంబంధాలు లేకుండా పోతాయని, ఇప్పటికైనా ఆసిఫాబాద్ జిల్లా అధికారులు స్పందించి వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కోరారు.

# విజయోత్సవాలకు 'నో'

## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత : శ్రీనివాస్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశామని పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలకు, ఎన్నికల సిబ్బంది, వివిద రాజకీయ పార్టీల అభ్యర్థులు మరియు వారి ప్రధాన ఏజంట్లకు మరియు కౌంటింగ్ చేయు సిబ్బంది 4న మంగళవారం నాడు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పెద్దపల్లి జిల్లాలో రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జెఎన్‌టియు కాలేజీ, అలాగే మంచిర్యాల జిల్లాలో హైజా ఇంజనీరింగ్ ముల్కల యందు ఉన్నందున అందరూ సహకరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జోన్ ఐజా ఇంజనీరింగ్ కళాశాల లోని కౌంటింగ్ సెంటర్ వద్ద ఏసీపీ05, సీఐ 14, ఎస్ఐ లు 40,ఏఎస్ఐ / హెడ్ కానిస్టేబుల్ 112, కానిస్టేబుల్స్96, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ / ఉమెన్ కానిస్టేబుల్స్ 21, హోంగార్డ్స్ 80, మొత్తం 368 మరియు స్పెషల్ పార్టీలు— 03,1 ప్లటూన్ కేంద్ర బలగాల సిబ్బంది మరియు పెద్దపల్లి జోన్ రామగిరి లోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల లోని కౌంటింగ్ సెంటర్ వద్ద ఏసీపీ05, సీఐ 16, ఎస్ఐ లు 36, ఏఎస్ఐ/ హెడ్ కానిస్టేబుల్ 99, కానిస్టేబుల్స్102, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్/ఉమెన్ కానిస్టేబుల్స్ 22, హోం గార్డ్స్ 87, మొత్తం 365 మంది మరియు స్పెషల్ పార్టీలు03,... 1 ప్లటూన్ కేంద్ర బలగాల సిబ్బంది ని కౌంటింగ్ బందోబస్తు కు ఉపయోగించడం జరుగుతుందని, రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో మంగళవారం ఉదయం 6 గంటల నుండి బుదవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది అని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ (ఐజి) తెలిపారు. కావున 5 మంది కంటే ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడడం నిషేదమని, టపాసులు కాల్చరాదని, గెలుపొందిన అభ్యర్థులు డిసెంబర్ 04న విజయోత్సవ ర్యాలీలు నిషేదమని, విజయోత్సవ ర్యాలీలకు నిర్వాహణకు సంబందిత పోలీస్ అధికారుల నుంచి రాత పూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుందని, కాబట్టి ప్రతీ ఒక్కరు పోలీసులకు మరియు రెవెన్యూ సిబ్బందికి మరియు కౌంటింగ్ చేయు సిబ్బందికి సహకరించాలని,ఎవరైన ఈ నియమ నిబంధనలు పాటించని వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చట్ట రిత్య చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కొద్దిగంటల్లో తీర్పు

### రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



**ప్రజాపక్షం/రామగిరి :** కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్దంగా ఉన్నామని పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మరికొద్ది గంటల్లో ఓటరు తీర్పు వెలువడనున్నదన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి పరిశీలించారు. జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్, మంథని,పెద్దపల్లి,రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ హాళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రామగిరి లోని జేఎన్టీయూ మంథని కళాశాలలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్‌ల ఈవిఎం యంత్రాల కౌంటింగ్, 7 అసెంబ్లీ సెగ్మెంట్ లలోని పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 4న పకడ్బందీగా నిర్వహించేందుకుఅవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ కోసం ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేశామని, ప్రతి కౌంటింగ్ హాల్ లో 14 కౌంటింగ్ టేంటింగ్, కౌంటింగ్ విధులు నిర్వహణకు ప్రతి కౌంటింగ్ హాల్ వద్ద 81 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి కౌంటింగ్ టేంటింగ్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్, ఒక గ్రూప్ డీ ఉద్యోగి సిబ్బంది బృందంగా ఏర్పాటు చేశామని, ప్రతి కౌంటింగ్ హాల్ వద్ద అవసరానికి మించి అదనపు బృందాలను సిద్ధంగా ఉంచామని వివరించారు.

## గ్రీవెన్స్‌డేకు 22 ఫిర్యాదులు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పి తెలిపారు. ఎస్పి మాట్లాడారు. బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 22 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి చట్ట పరంగా పరిష్కరించాలని ఆదేశించారు.

## పొరపాట్లు చేయొద్దు..

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధి:** ఓట్ల లెక్కింపుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడించారు. సోమవారం కరీంనగర్ ఎస్సారార్ డిగ్రీ కాలేజీలో కౌంటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సాధారణ అధికారి అమిత్ కటారియా, కౌంటింగ్ పరిశీలకురాలు జీ నజ్మాతో కలిసి పరిశీలించారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. సిసి కెమెరాలు, బారికేడ్స్, పలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రశాంతంగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేవామని తెలిపారు. కౌంటింగ్ హాలులోకి గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. ఇతరులను ఎవరిని అనుమతించవచ్చదని పేర్కొన్నారు. కౌంటింగ్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఓట్లను లెక్కించాలని సూచించారు.స్ట్రాంగ్‌రూం నుంచి కౌంటింగ్ హాలులోకి ఈవీఎంలను జాగ్రత్తగా తరలించాలని పేర్కొన్నారు.

## అమరులకు ఘన నివాళి



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : రాష్ట్ర సాధనలో అమరులైన తెలంగాణ బిడ్డల ఆకాంక్ష నెరవేరి దశాబ్దం గడిచిందని ఆసిఫాబాద్ ఎంఎల్‌ఏ కోవలక్ష్మి , ఎంఎల్‌సి దండే విఠల్ పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ముగింపు వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని మలి, తొలి దశ ఉద్యమ అమరవీరులకు నివాళులు అర్పించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సీనియర్ మహి ళా నాయకురాలు సరస్వతి, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కోవ సాయినాథ్, జిల్లా ప్రజా ప్రతినిధులు, ఎంపిపిలు జెడ్‌పిటిసిలు, సింగిల్ విండో చైర్మన్లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, ఉద్యమకారులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావడానికి, జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతల్లో ఉండే ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఐఎంఏ సిరిసిల్ల, అశ్వినీ హాస్పిటల్ వారి సహకారంతో వీర్నపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ ఐపిఎస్ మాట్లాడారు. జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతాల్లో ఉండే ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని వారికి సత్వరమే వైద్యం సేవలు అందించడమే లక్ష్యంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిపుణులు అయిన డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో కంటి, దంత, గైనకాలజిస్ట్, న్యూరో, జనరల్ ఫిజిషియన్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, పిల్లల వైద్య నిపుణులు, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం చికిత్సలు అందించడం జరిగిందని, ఆరోగ్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరానికి హాజరైన చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరికీ భోజన, రవాణా వసతులు కల్పించడం జరిగిందన్నారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది ప్రజా భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోరకు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అందులో భాగంగా గతంలో వీర్నపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల యువతకు స్పోర్ట్స్ కిట్స్ అందజేయడం జరిగిందన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత చెడు మార్గాల వైపు మరలకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని, గంజాయి అలవాటు పడిన వారి వివరాలు అందించాలని వారికి నిపుణులు అయిన వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి బారి ఎత్తున పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేపించుకున్న ప్రజలను అభినందించిన జిల్లా ఎస్‌పి ఉచిత మెగా వైద్య శిబిరానికి పిలువగానే సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట్ నుండి వచ్చిన వైద్య బృందానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రమేష్, డాక్టర్లు సత్యనారాయణ, అభినయ్, సునీల్ కుమార్ ఆర్థోపెడిక్, రవి కిరణ్ జనరల్ సర్జన్, అవని గైనకలజిస్ట్, అమిత జనరల్ ఫిజిషియన్, ఓబులేసు పిల్లల వైద్య నిపుణులు, గోపి కృష్ణ దంత వైద్య నిపుణులు, అజిత్ కుమార్ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు, కార్తిక్ కంటి వైద్య నిపుణులు పాల్గొన్నారు.




## ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ

ప్రజాపక్షం/ముధోల్: లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.అనేక సర్వే సంస్థలు ఆదివారం నాటికే తమ ఎగ్జిట్ పోల్ ఫలితాలను విడుదల చేశాయి.ఎగ్జిట్ పోల్ ఫలితాలతో కొందరు ఉవ్విళ్ళురుతూ,కొందరు నిరుత్సాహంగా ఉన్న అది చివరి ఫలితాలపై చూపే ప్రభావం సర్దెందడానికి నేటి ఫలితాలు వచ్చే వరకు వేచి చూడాల్సిందేనని ఎవరి సాక్షికి వారు చెప్పుకుంటున్నారు.జనం ఎవరికి పట్టం కట్టారో తెలుసుకునేందుకు పార్టీల శ్రేణులు కంటికి కునుకు లేకుండా ఎదురు చూస్తున్నారు. పార్టీలకతీతంగా విజయంపై ఎవరికి వారు ఇన్ని రోజులు ధీమా వ్యక్తం చేసిన అసలేం జరగనుందో నని నిరీక్షనతో ప్రతి నిమిషం ఆలోచనల్లో మునిగారు. ఎక్కడ బైఠాయించిన ఎన్నికల ఫలితాలదే ఊసు. ఏది ఏమైనా అసలైన ఫలితాలకోసం సర్వజనం ఎంతోఆత్రుతతో ఉండడానికి ఎలాంటి సందేహం లేదు.

## అబుదాబి నగరంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

ప్రజాపక్షం /సుల్తానాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని అబుదాబి నగరం లో తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఘనంగా జరిగాయి. ఆదివారం జరిగిన ఈ ఉత్సవాలకు ప్రాంగణంగా అబుదాబి లోని బి.ఎస్ ఈ వెంట్స్ హాల్ అయింది. ఈ కార్యక్రమం లో మొదటగా జ్యోతి ప్రజ్వలన, గణపతి వందన తో ప్రారంభించారు. ఆతరువాత తెలంగాణ సిద్ధాంత కర్త కీర్తి శేషులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పటానికి పూల మాల వేసి అసోసియేషన్ కార్య వర్గ సభ్యులందరు జోహార్లు అర్పించారు. కార్యక్రమాన్ని చిన్నారులు పాడిన తెలంగాణ ఉద్యమ గీతమైన జయహే జయహే తెలంగాణ తో వచ్చిన వారందరిలో ఉద్యమ కాలం నాటి స్మృతులను గుర్తుకు తెస్తూ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ అనేది ఒక రాష్ట్రం మాత్రమే కాదని అది ఒక స్ఫూర్తి అని, దాని మూలాలనూ ముందు తరాలకు చేరవేసే భాద్యత తల్లి దండ్రులదేనని తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజా శ్రీనివాస రావు తెలియజేశారు. ఈ సందర్భంగా జూన్ 9 నాడు దుబాయి లో స్పార్క్ మీడియా మరియు తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగనున్న దశాబ్ది ఉత్సవాల వేడుకల పోస్టర్ రిలీజ్ చేశారు. కార్య నిర్వాహకులు దశాబ్ది ఉత్సవాల గుర్తుగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. చిన్నారులకు ఎమిరేట్స్ ఎన్‌బిడి బ్యాంకు వారు ఇచ్చిన బహుమతుల పంపిణీ చేసారు అని కార్య నిర్వాహక సభ్యుడు అశోక్ గుంటక తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వాహక సభ్యులు పావని శ్రీనివాస్, సుల్తానాబాద్ కు చెందిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కుమారుడు, కోడలు శ్రీనివాస్ శ్రీనిధి దంపతులు, అర్చన వంశీ, పద్మజ గంగారెడ్డి , లతా గోపాల్ , దీప్తి శ్రీనివాస్, ప్రియ వెంకట్ రెడ్డి, లక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్ అందజేత

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ప్రతినిధి :కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కుడిమేత జలపతిరావు 2023 సంవత్సరం సెప్టెంబర్ నెలలో గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు కార్పస్, విడో ఫండ్ క్రింద 60, 000/ రూపాయల చెక్‌ను జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా పోలీసు కార్యాలయ ఎఒ శ్రీనివాస్, జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు ఎం. విజయ శంకర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ జలపతి రావు భార్య విజయ, అతని కుమారుడు వినోద్ లు పాల్గొన్నారు.

## బైట్ గ్లోబల్ స్కూల్ ప్రారంభోత్సవం




ప్రజాపక్షం/నిర్మల్ రూరల్: నిర్మల్ జిల్లా కేంద్రం లోని గజులపేటలో సోమవారం రోజు బ్రైట్ గ్లోబల్ స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిసి అధ్యక్షుడు కుచాడీ శ్రీహరి రావు, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్,ఇమ్రానుల్లా, మాజీ విద్యా వేత్తలు ఇతర పాఠశాలల యాజమాన్యాలు తదితరులు పాల్గొని అశీస్సులు అందించారు.ఈ సందర్భంగా శ్రీ హరి రావు మాట్లాడుతూ ఈ స్కూల్ విద్యార్థులకు మంచి విద్యను అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే విధంగా పని చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో నాయకులు అజీమ్ బిన్ యహ్యా,అజహర్, ఇర్ఫాన్, జునైద్ మేమన్,ఖిజార్,హబీబ్ ఖాన్,కే.శిరీష్ బాబు, శ్రావణ్,సల్మాన్,మినహాజ్ తదితర సన్నిహితులు, స్నేహితులు, స్థానిక ప్రముఖులు పాల్గొని కొత్త స్కూల్‌కి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం ఉత్సాహంగా సాగి,విద్యార్థుల తల్లిదండ్రులు,అభ్యర్థులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు



ప్రజాపక్షం /సుల్తానాబాద్ : అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా బండి రాజశేఖర్ సోమవారం మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలను అమ్ముతూ, విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తూ వివిధ రకాల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.1994 సంవత్సరంలో ప్రభుత్వం తీసుక వచ్చిన జీవో నెంబర్ 1 ప్రకారం ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలని చెప్తున్న వాటిని ఏ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా డొనేషన్లు, స్పెషల్ ఫీజులు, బస్సు ఫీజు, యూనిఫామ్ ఫీజు, బుక్స్ ఫీజ్ అని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగానూ వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా 2009 లో వచ్చిన జీవో నెంబర్ 91 ప్రకారం కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు టెక్నో, ఈ టెక్నో, డిజి, టాలెంట్, ఒలింపియాడ్ అనే బ్రాండ్ పేరుతో పాఠశాల వద్దని పాఠ్యపుస్తకాలను అమ్మొద్దని ఉన్న వాటిని కూడా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాల పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు మొద్దునిద్ర వీడి, స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపును రద్దుచేసి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీపతి సాయి తేజ, జోనల్ ఇంచార్జ్ అరవింద్, నాయకులు సందీప్, విఘ్నేష్, విశ్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాపక్షం/కాసిపేట: మండల పరిధిలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీలో పర్మినెంట్ ఉద్యోగి రాజేష్ కుటుంబానికి అన్ని విధాల న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రదీప్ డిమాండ్ చేశారు. సోమవారం మృతుడు రాజేష్‌కు టుంబానికి న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్తులతో కలసి ఫ్యాక్టరీ గేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కోతులు దాడి చేయడంతో గాయపడిన రాజేష్ చికిత్స పొందుతూ సోమవారంమ రణించాడని, మరణించిన రాజేష్ కుటుంబాన్ని అన్ని విధాల కంపెనీ యాజమాన్యం ఆదుకోవాలని, కుటుంబంలో ఒక్కరికి ఉ ద్యో గం కల్పించాలని,మృతుడి కుటుంబానికిఎక్స్‌గ్రేషియాచెల్లిం చాలని అన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాల ఎంపిక జాబితా విడుదల

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశానికి సంబంధించిన ఎంపిక జాబితా విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 7న నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో సాధించిన మెరిట్ ఆధారంగా రోస్టర్ ప్రకారం మొత్తం 100 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపిక జాబితా పాఠశాల నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 5 నుండి 7వ తేదీ వరకు ఒరిజినల్ ధ్రువ పత్రాలతో పాటు ఆధార్ కార్డు, 2 ఫోటోలు, 2 సెట్లు జిరాక్స్ కాపిలతో ధృవ పత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు. నిర్ణీత సమయం లోగా హాజరు కాని విద్యార్థుల అడ్మిషన్ రద్దు చేయబడుతుందని తెలిపారు.

## ఈశ్వరమ్మకు ఘన నివాళి

ప్రజాపక్షం/మందమర్రి : అమరజీవికి జన్మనిచ్చిన మహాతల్లి ఈశ్వరమ్మకు ఘన నివాళులు అని ప్రముఖ రచయిత అల్లం రాజయ్య అన్నారు. సోమవారం మందమర్రి పట్టణంలోని సిఇఆర్ క్లబ్ లో ఈశ్వరమ్మ సంతాపసభకు ఆయన హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రచయిత అల్లం రాజయ్య మాట్లాడుతూ ఎంతో ఉద్యమ స్ఫూర్తిదాయకమైన బిడ్డ అమరుడు హన్మండ్ల సత్యనారాయణ ఉద్యమానికి అందించి కడుపు కోత బాధను భరించిన మహాతల్లి ఈశ్వరమ్మ అని కొనియాడారు. అనంతరం సికాస వ్యవస్థాపకుడు మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ పీడిత, దళిత శ్రామిక వర్గాల కోసం పోరాడి విలువలతో సిద్ధాంతాలకు కట్టుబడి నిలిచి అమరుడైన సత్యనారాయణను కన్న ఒక విప్లవ మాతృమూర్తిని కోల్పోవడం చాలా బాధాకరమని ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి , మాజీ విప్ నల్లాల ఓదెలు, కాంగ్రెస్ నాయకులు, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ...

**ప్రజాపక్షం/కుంటాలః** మండలంలోని ఓలా గ్రామానికి చెందిన నాలం శ్రీనివాస్ తల్లి భోజవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.సోమవారం బాధిత కుటుంబానికి ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి పరామర్శించారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట నాయకులు హైమద్ పాషా,శంకర్ గౌడ్,బండి రమణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ర్యాలీలకు అనుమతి లేదు

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ ప్రతినిధి :** లోక్ సభ ఎన్నికలు 2024లో భాగ ంగా రాష్ట్రంలోని 17 పార్లమెంట్ ని యోజకవర్గాలకు ఈ నెల 13న జరిగిన పోలింగ్ కు సంబంధించి జూన్ 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడానికి అనుమతులు లేవని జిల్లా ఎస్పి సురేష్ కుమార్ తెలియజేశారు. పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సంబంధిత ఓట్ల లెక్కింపు ప్రక్రియ అనంతరం జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తీసుకుంటున్న జాగ్రత్త చర్యల్లో భాగంగా ర్యాలీలకు అనుమతులు నిరాకరించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ రోజున పోలీసు శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయడం జరుగుతుందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత జిల్లాలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, బాణసంచా కాల్చడం లాంటివి చేయకూడదని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేసినట్లయితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## టెన్త్ పరీక్షలు ప్రారంభం

**ప్రజాపక్షం/మంచిర్యాల :** మంచిర్యాల జిల్లాలో పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఫస్ట్ లాంగ్వేజ్ (తెలుగు, ఉర్దూ, హిందీ) పరీక్షకు 334 మంది విద్యార్థులకు గాను 298 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమీషనర్ సందర్శించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో పరీక్షలు సజావుగా జరిగాయని వారు తెలిపారు.

## నలుగురు విద్యార్థులు ఎంపిక

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలం సొనాల ప్రాథమిక పాఠశాల నుంచి ఆదర్శ పాఠశాలకు నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాదాపు మధుసూదన్ తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## అరకొర పనులతో ఇబ్బందులు

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గత ప్రభుత్వ హాయాంలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులను మొదలు పెట్టారే తప్ప నేటి వరకు పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయని మాజీ ఎంపిటిసి మొరపు గంగారాజం జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. విద్యా సంవత్సరం కొద్ది రోజుల్లోనే ప్రారంభం అవుతుందని పనులలో జాప్యం జరిగి అసంపూర్తిగా ఉన్నాయని, తక్షణమే చర్యలు చేపట్టి విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

# ప్రతి రైతుకు ఎరువులు ఇవ్వండి



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ :** ప్రతి రైతులకు సమయానుకూలంగా ఎరువులు అందేలా చూడాలని, ఎరువులు అందించడంలో జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ హెచ్చరించారు. సోమవారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో తనిఖీ చేసి పిఎసిఎస్ సొసైటి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎరువులను పిఒఎస్ మిషన్ ద్యారా మాత్రమే అమ్మకాలు చేయాలని, ప్రతి రోజు ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలని, రైతులు కూడా అవసరం మేరకు మాత్రమే పంట చేలలో ఉపయోగించుకోవాలని, అధిక మోతాదుల ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బతింటుందని అన్నారు. రైతులు ఎకరానికి 2 బస్తాల యూరియా, 1 బస్తా డిఎపి, 1 ఎంఒపి మాత్రమే వేయాలని, అధిక మోతాదులో ఎరువులు వేసి ఖర్చు పెంచుకోవద్దని కోరారు. విత్తనాలు, ఎరువులను ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే ఎడిఎ, ఎఒ లకు సమాచారం అందించాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు రసీదులు కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం అన్ని షాపుల్లో జిల్ గార్డ్ 2 విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు బ్రాండ్ విత్తనాల కోసం తాపత్రయం పడటం కన్నా పంట సాగులో యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ చర్యలు పాటించినట్లయితే అధిక దిగుబడి వస్తుందని వివరించారు. రైతుల నాసిరకాల, లూజు విత్తనాలు కొంటే వారికే నష్టం అని తెలిపారు.

# ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి



**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం3 ఏరియాలోని గనులకు సంబంధించి భద్రత ,బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా పై ఆర్జీ3 జీ.ఎం శ్రీ ఎస్. సుధాకర రావు సోమవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఓసిపి 1, ఓసిపి 2 ఉపరితల గనుల ఉత్పతి, ఉత్పాదకత, రవాణా, ఓ.బీ(మట్టి వెలికితీత) లక్ష్యాల అంశాల పై చర్చించారు. ఆర్జీ 3 ఏరియా వివిధ విభాగాల పనితీరును విశ్లేషించారు. ఈ సందర్భంగా వివిధ గనుల అధికారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు, అలాగే నిర్దేశించిన బొగ్గు రవాణా చేయడానికి అనుగుణంగా తమ వంతు కృషి చేస్తూ, లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను చేపట్టాలని అన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అందరము కలసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించు కోవడానికి తగిన ప్రణాళికలను రూపొందించు కోవాలని అన్నారు. అలాగే ఉపరితల గనులలో వర్షాకాలం తీసుకోవలసిన జాగ్రత్తలను తూ చ తప్పక పాటించాలని, వర్షాకాలం ఉత్పత్తి కి అంతరాయం కలుగ కుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పి.ఎలీషా, ఫైనాన్స్ ఏ.జీ.ఎం పి.శ్రీనివాసులు, ఎస్.వో.టు. జీ.ఎం.జీ.రఘుపతి,ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రమేష్, కె.రాజేందర్,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, డీ.జీ.ఎం.ఐ.ఈ.డీ కే.చంద్ర శేఖర్, సివిల్ డీ.జీ.ఎం పద్మ రాజు,పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, సి. హెచ్ పి డి జి ఎం కాశీ విశ్వేశ్వర రావు , ప్రాజెక్ట్ ఇంజనీర్ లు ఆర్.శ్రీనివాస్, ఎం.నాగ రాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, కే.వి.రామరావు, నాణ్యత అధికారి బీ.వి.సత్య నారాయణ, పర్చేజ్ అధికారి ఈ.నాగేశ్వర రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

### రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత కౌం టింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రావిష్ గుప్తా, అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, దివాకర్ లతో కలిసి పాల్గొన్నారు.కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ర్యాండమైజేషన్ చేపట్టి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించామని, కౌంటింగ్ ఉదయం 5గంటలకు వారీగా కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు చేస్తామన్నారు. కౌంటింగ్ సిబ్బంది ఉదయం 5 గంటల వరకు తప్పనిసరిగా కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, సిబ్బంది తప్పనిసరిగా తమ గుర్తింపు కార్డులు తీసుకుని రావాలని, కౌంటింగ్ హల్ లోపలికి సెల్ ఫోన్ అనుమతి ఉండదని, ఈ విషయాన్ని సిబ్బంది గమనించాలని కలెక్టర్ సూచించారు. జూన్ 4న ఉద యం 8 గంటలకు జేఎన్టీయు కళాశాల నందు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి, మం థని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రారంభమవు తుందన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్‌లో 14ఉంటాయని, వీటి వివరాలను కంప్యూటర్ లో నమోదు చేసేందుకు నలుగురు ఆపరేటర్లను కంప్యూటర్ లతో ప్రత్యేకంగా నియమించామని, వీరి మధ్య మెరుగైన సమన్వయం కోసం కలర్ డ్రెస్ కోడ్ ఏర్పాటు చేశామని అన్నారు.

## మాజీ శాసన సభ్యుడు కొమిరెడ్డి రాములు జయంతి



**ప్రజాపక్ష / మల్లాపూర్ :** స్వర్గీయ మాజీ శాసన సభ్యుడు కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యేగా కొమిరెడ్డి రాములు చేసిన సేవలు చిరస్మరణీయమని స్మరించుకుని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ హనుమండ్లు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, రాజారెడ్డి, శశిగౌడ్, ఆనంద్, లక్‌పతి రెడ్డి, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, రాములు, రాజం తదితరులు ఉన్నారు.

**ఇబ్రహీంపట్నం**

దివంగత మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ధర్మసాగర్ కాలనీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ కాలనీ వాసుల మధ్యన మాజీ ఎంపిపి వేల్మల పుష్పలత దేవి ఆధ్వర్యంలో దివంగత మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి చిన్నారులకు, కాలనీ వాసులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు పుష్పలత దేవి మాట్లాడుతూ కొమిరెడ్డి రాములు విద్యార్థి దశ నుండి ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారని, మెట్‌పల్లి ఎమ్మెల్యేగా గెలుపొంది బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై, ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రావు, శేఖర్ రెడ్డి, రాకేష్ రెడ్డి, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

## ఒకరిపై ఫిర్యాదు

**ప్రజాపక్షం / మెట్ పల్లి :** పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఎండి. షాకీర్ సిద్ధిఖీ ని డబ్బుల కావాలని బెదిరించిన వ్యక్తి పై సోమవారం ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఒక కేసు విషయంలో తన నుండి డబ్బులు డిమాండ్ చేసినట్లు మాజీ కౌన్సిలర్ షాకీర్ ఫిర్యాదు చేయడంతో ఆ వ్యక్తి పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

## నిజామాబాద్ బాద్‌షా ఎవరో..

**ప్రజాపక్షం / జగిత్యాల జిల్లా ప్రతినిధి :** నిజామాబాద్ లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌కు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు ఉదయం 8గంటలకు లెక్కింపు ప్రారం భం కాగా మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించిన పిమ్మట ఈవిఎంల లెక్కింపును చేపట్టనున్నారు. రౌండ్ల వారీగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాల పోలైన ఓట్లను లెక్కించనున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, ఆర్మూర్, బోధన్, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 20 రౌండ్లకుగాను15 ఏర్పాటు చేశారు. ఆర్మూ ర్, బాల్కొండ, బోధన్, జగిత్యాల, కోరుట్లలో 18 ఓట్లను లెక్కిస్తారు. పోస్టల్ బ్యాలెట్ కోసం 2 అదనంగా ఏర్పాటు చేశారు. ఇందుకోసం జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో అధికార యంత్రాంగ కౌంటింగ్ ప్రక్రియ నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని సిఎంసి కళాశాలలో అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేసింది. కౌంటింగ్ కేంద్రంవద్దనలుగురికంటేఎక్కువగా గుమికూడిఉండకుండా144సెక్షన్ అమలు చేశారు. అలాగే కౌంటింగ్ ఏజెంట్లు మంగళవారం ఉదయం 6గంటలకే లెక్కింపు కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాల నుండి అధికారులు కౌంటింగ్‌కు వెళ్లేందుకు ప్రత్యేక వాహనాల్లో నిజామాబాద్‌కు వెళ్లారు.

**20రోజుల ఉత్కంఠకు తెర**

గత నెల 13న పోలింగ్ జరగిన 20 రోజుల తరువాత ఎన్నికల కౌంటింగ్ నేడు చేపట్టనుండగా ఎవరూ గెలుస్తారో నేటి మధ్యాహ్నం వరకు తేలనుంది. నిజామాబాద్ నుండి మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బిజెపి నుండి సిట్టింగ్ ఎంపి ధర్మపురి అరవింద్, భారాస నుండి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌లు ప్రధానంగా పోటీ పడి ఎవరికి వారు విస్తృత ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం, మండలం, గ్రామాల వారీగా పోలైన ఓట్లు, ఎవరెవరికి ఎన్ని ఓట్లు పడ్డాయో నాయకులు, కార్యకర్తల ద్వారా సమీక్షలు జరుపుతామన్నారు.